నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314353-All

★ హైదరాబాద్‌లో వృద్ధులను వారి ఇంట్లోనే ఉండి చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీతం: 14-25 వేలు. ఏజెంట్ కమీషన్: 3-5 వేలు. 20-50 సం||. హేమ హోంకేర్: 7330746999.
NT-320941-All

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

పాస్‌పోర్ట్ పోయినది

నేను సజ్జన సాయికిష్ణ తండ్రి సజ్జన ధర్మపురి ఇ.నెం.2-30, గ్రామం & మండలం పెంబి, జిల్లా నిర్మల్, తెలంగాణ నా యొక్క పాస్‌పోర్ట్ నెం. R0135437 తేది: 02-10-2023 రోజున మందపల్లి నుండి పెంబికు బైక్ పై ప్రయాణించగా ఎక్కడో పడి పోయినది. దొరికినవారు ఈ క్రింది నెంబర్‌కు తెలియజేయగలరు. సెల్: 9391909017

CHANGE OF NAME

★ I, ABDUL LATEEF Abdul Aziz, R/o. H.No. 5-11-51/31, Moulana Azad Nagar, Nirmal-504 106, T.S. Changed My Name to ABDUL LATEEF, S/o. Abdul Aziz.
NT-313036

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల సంప్రదించండి...
GST 5% పన్నుతో
కంట్రోల్: 91827 77676, ఆఫీస్: 91827 77679
సర్క్యులేషన్: 91827 77671, 91827 77677

అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా

- మహిళా కూలీలకు తీవ్ర గాయాలు
- పత్తి సేకరించేందుకు వెళ్తుండగా ప్రమాదం
- ప్రభుత్వ దవాఖానకు తరలింపు
- ఘటనా స్థలాన్ని సందర్శించిన సీఐ అల్లం నరేందర్
- క్షతగ్రాత్రులను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు హన్మండ్ల జగదీశ్, మర్సుకోల సరస్వతి

తిర్యాణి: గుండాల అటవీ ప్రాంతంలో అదుపు తప్పి బోల్తాపడిన ట్రాక్టర్

తిర్యాణి, డిసెంబర్ 2 : మండలంలోని గుండాల అటవీ ప్రాంతంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడిన ఘటనలో ఆరుగురు మహిళా కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. తిర్యాణి ఎస్ఐ రమేశ్ తెలిపిన ప్రకారం.. ట్రాక్టర్‌లో 23 మంది మహిళా కూలీలతో పత్తి సేకరించేందుకు గాను గుండాల గ్రామం నుంచి మాణిక్యాపూర్ వైపునకు శనివారం బయలుదేరింది. ఈ క్రమంలో మార్గమధ్యంలో ప్ర మాదవశాత్తు అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తాపడింది. ఈ ప్రమాదంలో కోవ భీంబాయి, మర్సుకోల పార్వతీబాయి, పెంద్రం రాధ బాయి, మర్సుకోల శంకరమ్మ, పార్వతిబాయి, మర్సుకోల కమలాబాయి, మర్సుకోల ధృపతిబాయి అనే కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. కాగా మిగితా కూలీలు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ప్రమాదంపై తెలుసుకున్న గుండాల గ్రామస్తులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటినా 108 వాహనాన్ని ఘటనా స్థలానికి చేరుకొని క్షత గాత్రుల్ని వెంటనే మండలకేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న రెబ్బన సీఐ అల్లం నరేందర్ దవాఖానలో చికిత్స పొందుతున్న కూలీల స్థితిగతులను పరిశీలించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై అక్కడి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.కూలీల ఫిర్యాదుతో ట్రాక్టర్ డ్రైవర్ సొల్లు గణేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

● బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

ఈ విషయం తెలుసుకున్న ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు హన్మండ్ల జగదీశ్, పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్ చింతపల్లి సర్పంచ్ ఆత్రం రుక్మిణి హుటాహుటినా దవాఖానకు చేరుకున్నారు. క్షతగ్రాత్రులను పరామర్శించారు. దీనిపై జడ్పీ చైర్‌పర్సన్, ఆసిఫాబాద్ అభ్యర్థి కోవ లక్ష్మి, బీఆర్ఎస్ జిల్లా నాయకురాలు మర్సుకోల సరస్వతి ఆదేశాల మేరకు క్షతగ్రాత్రులను మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించి మెరుగైన వైద్యం అందేలా చూడాలని సూచించినట్లు వారు తెలిపారు.

మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు

క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల దవాఖానకు తరలిస్తున్న పోలీసులు, బీఆర్ఎస్ నాయకులు

నేటితో ఉత్కంఠకు తెర

- కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి
- తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

ఆసిఫాబాద్,డిసెంబర్ 2 : అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో 001-సిర్పూర్, 005-ఆసిఫాబాద్ నియోజకవర్గాలకు నవంబర్ 30న ఎన్నికలు జరిగాయి. ఆదివారం జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కౌంటింగ్ కోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద కేంద్ర బలగాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతి నియోజకవర్గానికి 19 చొప్పున కౌంటింగ్ బృందాలు, 14రౌండ్లు, 3 పోస్టల్ బ్యాలెట్ టేబుళ్లు ఏర్పాటు చేశారు. ప్రతి టేబుల్‌కు 1 సూపర్వైజర్, 1 కౌంటింగ్ అసిస్టెంట్, 1 మైక్రో అబ్జర్వర్ చొప్పున టేబుల్‌కు ముగ్గురు సిబ్బంది నియమించారు. కౌంటింగ్ కేంద్రం వద్ద కేంద్ర బలగాలతో బందోబస్తు నిర్వహించడంతో పాటు ముందస్తు జాగ్రత్తగా అగ్నిమాపక వాహనాన్ని ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు కలెక్టర్ హేమంత్ సహదేవరావు తెలిపారు.

● ఉత్కంఠకు తెరపడనుంది..

అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల గెలుపుపై నెలకొన్న ఉత్కంఠకు నేడు తెరపడనుంది.గత రెండు నెలలుగా జిల్లా వ్యాప్తంగా ఎన్నికల వేడి నెలకొన్న విషయం అందరికీ తెలిసిందే. నవంబర్ 30న జిల్లాలోని రెండు నియోజకవర్గాలు ఆసిఫాబాద్, సిర్పూర్‌లో ఎన్నికలు జరిగాయి. ఆదివారం జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల లెక్కింపు కేంద్రంలో ఆసిఫాబాద్‌కు సంబంధించి 305 పోలింగ్ బూతులకు గాను 22 టెబుల్స్ ఏర్పాటు చేసి 14 రౌండ్లలో లెక్కింపు చేయనున్నారు. సిర్పూర్‌కు సంబంధించి 294 పోలింగ్ బూత్‌లకు గాను 21 టెబుల్స్ ఏర్పాటు చేశారు. ప్రతి రౌండ్ లెక్కింపుపై ఉత్కంఠగా ఉండడంతో కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా 144 సెక్షన్ అమలు చేశారు. పోలీసు వర్గాల నిఘాలో లెక్కింపు జరుగనుంది. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు తామే గెలుస్తామని ఎవరి ధీమాలో వారు ఉన్నారు. ఇప్పటికే బూత్ స్థాయిలో పడ్డ ఓట్ల లెక్కింపును అంచనా వేసుకొని మెజార్టీ సైతం లెక్కలు వేసుకున్నారు. ఏదిఏమైనా ఓటర్లు ఎవరికి మద్దతు పలుకుతారో ఆదివారం తెలనుంది.

ఎన్నికల కౌటింగ్ కేంద్రం వద్ద అగ్నిమాపక సిబ్బంది

కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట భద్రత

● ఎస్పీ సురేశ్ కుమార్

ఆసిఫాబాద్,డిసెంబర్2: శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ కే సురేశ్ కుమార్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మూడంచెల భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. ఆదివారం ఎన్నికల ఫలితాలు వెలువడినప్పటినుంచి 24 గంటల వరకు ఎలాంటి సభలు, సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రత ఉంటుందన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రం ఆసిఫాబాద్‌లోని తెలంగాణ గిరిజన సాంఘిక సంక్షేమ కళాశాల పరిసర ప్రాంతాలను డాగ్స్ స్క్వాడ్, బాంబు డిస్పోజల్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వంచినట్లు పేర్కొన్నా రు. అభ్యర్థులు, ఏజెంట్లు, లెక్కింపునకు హాజరయ్యే అధికారులు నిషేధిత వస్తువుల అగ్గిపెట్టెలు, లైటర్,ఇంక్ బాటల్స్, పేలుడుకు కారణమయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు. తనిఖీలు చేసే సిబ్బందికి సహకరించాలని కోరారు. ఎలక్షన్ కమిషన్ ద్వారా జారీ చేయబడిన గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే లెక్కింపు కేంద్రంలోకి అనుమతిస్తామని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

7 మేకలు మృతి

దహెగాం, డిసెంబర్ 2 : మండలంలోని గిరివెల్లి గ్రామానికి చెందిన మేకల కాపరి దందెర మల్లేశ్‌కు చెందిన 7 మేకలు ఆకస్మికంగా మృతి చెందాయి. బాధితుడు మల్లేశ్ తెలిపిన ప్రకా రం.. తాను గ్రామానికి చెందిన పలువురి మేకలను కాస్తున్నాని అదేక్రమంలో తాను కూడా కొన్ని మేకలను పెంచుకుంటున్నట్లు తెలిపాడు. రోజు వారిలాగానే శనివారం ఉదయాన్నే మేకలను మేపేందకు అటవీ ప్రాంతానికి తోలుకపోయి పొద్దంతా మేకలను మేపి తిరిగి ఇంటికి తోలుక వస్తున్న క్రమంలో గ్రామ సమీపానికి రాగానే ఏడు మేకలు ఒక్కసారిగా కిందపడిపోయి అక్కడికక్కడే మృతి చెందాయి. మేకలు ఎందుకు చనిపోయాయో అర్థకావడం లేదని ఏమైనా విషపూరితమైన ఆకులు తిని చనిపోయాయేమోనని బోరున విలపించాడు మల్లేశ్. తాను పేదవాడినని ప్రభుత్వం ఆదుకోవాలని మల్లేశ్ కోరారు.

ఉత్సాహంగా జోనల్ స్థాయి క్రికెట్ ఎంపిక పోటీలు

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 2 : ఆదిలాబాద్‌లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో శనివారం అండర్ -17 బాలుర జోనల్ స్థాయి క్రికెట్ జట్టు ఎంపిక పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఉమ్మడి జిల్లా నుంచి పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు. జిల్లా గిరిజన క్రీడల అధికారి పార్థరసారథి ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో కాంతారావు, స్వామి, జయేంద్ర, విఠల్ రెడ్డి పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఆదిలాబాద్ జిల్లా గిరిజన క్రీడల అధికారి పార్థసారథి